# తొలి అక్షరం

చైర్మెన్ & ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దినపత్రిక

Epapper www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు సంపుటి : 01 సంచిక - 207 పేజీలు - 5 బుధవారం 19 జూన్ 2024



## విలేకరులు కావలెను


**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# ఆధునికంగా ఐటీఐలు

- రూ.2,324.21 కోట్లతో అభివృద్ధి చేస్తాం- ఉన్నత సాంకేతిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతాం
- టాటా టెక్నాలజీస్తో ఒప్పందం
- నైపుణ్యం లేని సర్టిఫికెట్లు పనికి రావు
- సాంకేతిక నైపుణ్యం ఉంటేనే ఉపాధి
- యువతకు తగిన నైపుణ్యాలను అందిస్తాం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



# అప్పుడే చెప్పాం..వినలే

- ఇప్పుడవే సమస్యలు వెంటాడుతున్నాయి
- జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి కమిషన్ ఎదుట విద్యుత్రంగ నిపుణులు రఘు వివరణ
- రాజ్యాంగ వ్యవస్థల్ని ధ్వంసం చేశారు : కోదండరాం

**తొలి అక్షరం/ హైదరాబాద్,జూన్18:** ఛత్తీస్గఢ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం పూర్తిగా లోపభూయిష్టమని 2016లోనే ప్రభుత్వాన్ని హెచ్చరించినా, పట్టించుకోలేదని విద్యుత్రంగ నిపుణులు కే రఘు చెప్పారు. మంగళవారంనాడాయన ఛత్తీస్గఢ్ ఒప్పందం, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ కేంద్రాల నిర్మాణంపై విచారణ జరుపుతున్న జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి కమిషన్ ఎదుట తన వాదన వినిపించారు. ఆయనతో పాటు అప్పటి విద్యుత్ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ ప్రొఫెసర్ కోదండరాం కూడా ఉన్నారు. కమిషన్ ఎదుట రఘు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఒప్పందంలోని లోపాలను కమిషన్కు వివరించారు. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ కేంద్రాల నిర్మాణంపైనా తమ అభ్యంతరాలను తెలిపారు. ఛత్తీస్గఢ్ ఒప్పందానికి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఇప్పటి వరకు ఎలాంటి ఆమోదం తెలుపలేదని స్పష్టం చేశారు. కేవలం మధ్యంతర టారిఫ్పై మాత్రమే ఓ ఆర్డర్ ఇచ్చారనీ, అది లెర్నింగ్ లైసెన్స్ వంటిదే తప్ప, ఆమోదం తెలిపినట్టు కాదన్నారు. పై అంశాలపై తమ వద్ద ఉన్న సమాచారం మొత్తం కమిషన్కు అందచేశామని తెలిపారు. ఛత్తీస్గఢ్ ఒప్పందాన్ని ఎమ్ఓయూ రూపంలో కాకుండా టెండర్ ప్రక్రియ ద్వారా అయితే ఎలాంటి ప్రయోజనాలు కలిగేవో కమిషన్కు వివరించినట్టు చెప్పారు. ఒప్పందం ప్రకారం ఛత్తీస్గఢ్ విద్యుత్ సంస్థలు ఏనాడు కరెంటును సరఫరా చేయలేదన్నారు. ఈ ఒప్పందం వల్ల విద్యుత్ సంస్థలకు రూ.2,600 కోట్ల నష్టం జరిగిందన్నారు. మొదట చేసుకున్న ఒప్పందంప్రకారమే సక్రమంగా విద్యుత్ సరఫరా జరగనప్పుడు, దానికి అదనంగా మరో వెయ్యి మెగావాట్లకోసం అదే ఛత్తీస్గఢ్తో ఒప్పందం చేసుకున్నారనీ, దానివల్ల లాభం లేదని తర్వాత తెలుసుకొని రద్దు చేసుకుందామనుకుంటే సాధ్యం కాలేదని వివరించారు. వరద ముంపు ప్రాంతాల్లో యాదాద్రి, భద్రాద్రి థర్మల్ కేంద్రాల నిర్మాణం చేపట్టారనీ, ఇక్కడ కూడా కాంపిటీషన్ పద్ధతిలో కాకుండా పరస్పర ఒప్పందాలు (ఎమ్ఓయూ) చేసుకున్నారన్నారు. 2013-24 తర్వాత కాంపిటేటివ్ బిడ్డింగ్లో బీహెచ్ఈఎల్ జీరోకు పడిపోయిందనీ, దీనిపై కాగ్ స్పష్టమైన రిపోర్టు ఇచ్చిందని గుర్తుచేశారు. అలాంటి సంస్థకు ఎమ్ఓయూ రూపంలో ప్రాజెక్టుల్ని ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు. మూడేండ్లలో పూర్తి కావల్సిన ప్రాజెక్టులు 9 ఏండ్లు గడుస్తున్నా ఇప్పటికీ ఎందుకు పూర్తికాలేదని ప్రశ్నించారు. భద్రాద్రి థర్మల్ ప్లాంట్లో సబ్ క్రిటికల్ టెక్నాలజీ రాష్ట్ర ప్రభుత్వం ఛాయిస్ కాదనీ, బలవంతంగా ఉద్దేశ్యపూర్వకంగా దాన్ని రుద్దారని విమర్శించారు. 2010లో తయారు చేసుకున్న సబ్ క్రిటికల్ టెక్నాలజీ యంత్రాలను బీహెచ్ఇఎల్ ఆరేండ్ల తర్వాత ప్రభుత్వానికి అంటగట్టిందనీ, ఆ యంత్రాలు సరైనవి కావని తేల్చిచెప్పారు.

వివరాలు 2లో

# అటు వర్షాలు.. ఇటు వడగాడ్పులు!




- రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు
- ఉష్ణతాపానికి పశ్చిమ గాలులే కారణం
- స్తబ్దుగా నైరుతి రుతుపవనాలు
- 4 రోజుల్లో కదలిక వచ్చి, రాష్ట్రంలో మరింతగా విస్తరించే అవకాశాలు
- వచ్చే రెండ్రోజులు వానలతో పాటు ఉక్కపోత

# నీట్ ప్రవేశ పరీక్షలను తక్షణమే రద్దు చేయాలి

- ఎన్టిఏ ను రద్దు చేయాలి
- నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీ దోషులను తక్షణమే శిక్షించాలి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్18:** నీట్ ప్రవేశ పరీక్షలను తక్షణమే రద్దుచేసి, మళ్లీ ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని 24 లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బందు మహేందర్, సి వై ఎస్ ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్ బాబు, ఏఐఎఫ్డిఎస్ నియోజకవర్గ నాయకులు అరుణ్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి నజీర్ లు మాట్లాడుతూ ఎన్టిఎ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మెడికల్ ప్రవేశ పరీక్ష నీట్ తీరుపై కేంద్ర ప్రభుత్వం 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడేశారని అన్నారు.ఓవైపు మార్కుల గందరగోళం, మరోవైపు పేపర్ లీకేజీలు జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదని అన్నారు.పేపర్ లీకేజీలు




చేస్తున్న వారిపై విచారణ చేపట్టి దోషులను తక్షణమే శిక్షించాలని కష్టపడి చదివిన విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాల్సిన కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరంగా ఉందని అన్నారు. కష్టపడి చదివే తమ పిల్లలు డాక్టర్ కావాలని కలలు కన్న తల్లిదండ్రుల కల ఆశలపై గందరగోళంగా మారింది అని అన్నారు. నీట్ పరీక్ష వ్యవహారం నీళ్లు చల్లినట్టుగా ఉందని మండిపడ్డారు. బీహార్ గుజరాత్ లో పేపర్ లీకేజీ అంటూన్న వార్త ప్రసారాలు అవుతున్న ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎప్పుడు లేని విధంగా నీట్ ఎగ్జామ్ లో ఏకంగా 67 మంది కి ఫస్ట్ ర్యాంకు రావడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఒకే సెంటర్ నుంచి 8 మంది విద్యార్థులు ఏకంగా 720 మార్కులు సాధించడం చూస్తే పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో అర్థం అవుతుందా అని అన్నారు ఒకే సెంటర్లో ఎంతమంది విద్యార్థులు పెద్ద మొత్తంలో మార్కులు రావడం ఎలా సాధ్యమని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని పేద మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని ఈ ఘటనకు కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మంత్రులు బైపాస్

- అధికారుల పోస్టింగ్‌లలోనూ అదే తీరు
- మంత్రుల జాబితాలు బుట్టదాఖలు
- సొంత జిల్లాల్లోనే అధికారుల మార్పులు
- జీవోలు చూసి అవాక్కవుతున్న మంత్రులు




**తొలి అక్షరం/ హైదరాబాద్,జూన్18:** ఇటీవల ప్రభుత్వం భారీ సంఖ్యలో కలెక్టర్లను బదిలీ చేసింది.తాను చెప్పిన వ్యక్తి పేరు కాకుండా కొత్త పేరు కనిపించడంతో.. ఇదెలా జరిగిందని రుసరుసలాడుతున్నారట. మరో మంత్రికైతే సొంత జిల్లా కలెక్టర్‌ను మారుస్తున్న విషయమే తెలియదని సమాచారం. ఐఏఎస్‌లు మాత్రమే కాదు.. మండల స్థాయి నుంచి ఐఏఎస్

వివరాలు 2లో

# అప్పుడే చెప్పాం..వినలే

(మొదటి పేజీ తరువాయి)

గోదావరిలో వరద ఎక్కువైతే భద్రాద్రి థర్మల్ కేంద్రం ముంపునకు గురవుతుందనీ, ఆ విషయం అప్పట్లోనే చెప్పినా వినిపించుకోలేదన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ను తప్పుడు లోకేషన్లో నిర్మాణం చేయడం వల్ల రవాణా చార్జీల భారం ఎక్కువగా పడుతుందని వివరించారు. భద్రాద్రి నిర్మాణంలో పర్యావరణ అంశాలను లెక్క చెయ్యలేదనీ, ఆలస్యానికి ప్రభుత్వం చేసిన తప్పిదాలే కారణం తప్ప మరొకటి కాదని అన్నారు. ఈ అంశాలపై పలు అభ్యంతరాలను రెగ్యులేటరీ కమిషన్ దృష్టికి 2016లోనే తీసుకెళ్లామనీ, దీనిపై విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను ఏడేండ్ల వరకు చేయలేదని గుర్తుచేశారు.

### రాజ్యాంగ వ్యవస్థల్ని పట్టించుకోలేదు-కోదండరాం

ప్రజల సొమ్ముకు ప్రభుత్వం ధర్మకర్తగా వ్యవహరించాలే తప్ప, ఇష్టం వచ్చినట్టు ప్రజాధనాన్ని ఖర్చు చేస్తామంటే కుదరదని అప్పటి విద్యుత్ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని వ్యవస్థల్ని ధ్వంసం చేసిందన్నారు. ఛత్తీస్గఢ్, యాదాద్రి, భద్రాద్రిపై అప్పట్లోనే తాము అనేక లోపాలు ఎత్తి చూపామనీ, నిర్భంధాలు ప్రయోగించి, ప్రశ్నించే గొంతుల్ని నొక్కే ప్రయత్నం చేశారని అన్నారు. కాళేశ్వరం సహా రాష్ట్రంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి కూడా ఇలాగే ఉందన్నారు. కమిషన్ ఎదుట తమ వద్ద ఉన్న సమాచారం అంతా ఇచ్చామనీ, మాజీ సీఎం కేసీఆర్ విచారణకు సహకరించాలని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ సందర్భంగా జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి మాజీ సీఎం కే చంద్రశేఖరరావు రాసిన లేఖలోని అంశాలపై సాంకేతిక వివరణలు కోరినట్టు తెలిసింది. లేఖలోని రాజకీయ, వ్యక్తిగత అంశాలను ఓ భాగంగా, ఛత్తీస్గఢ్ ఒప్పందం, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ కేంద్రాల నిర్మాణంపై ఆయన ఇచ్చిన సమాచారాన్ని కూడా క్రాస్ చెక్ చేసుకు న్నట్టు సమాచారం. కేసీఆర్ను మరోసారి విచారణకు వ్యక్తిగతంగా పిలవాలా లేదా అనే అంశంపై నిర్ణయాన్ని వాయిదా వేసినట్టు తెలిసింది. అయితే మరోసారి కేసీఆర్కు లేఖ రాస్తే ఎలా ఉంటుందనే విషయంపై కూడా కమిషన్ ఆలోచిస్తున్నట్టు సమాచారం.

# మంత్రులు బైపాస్

(మొదటి పేజీ తరువాయి)

అధికారుల వరకు ఇదే తంతు. తమకు ఫలానా అధికారులు కావాలని పలువురు మంత్రులు చేస్తున్న సిఫారసులు బుట్టదాఖలవుతున్నాయని కొత్త చర్చ నడుస్తున్నది.మంత్రుల ఆదేశాల మేరకే ఆయా శాఖల్లో ప్రాథమికంగా జాబితా సిద్ధమవుతున్నదని.. అయితే సీఎం ఆఫీసుకెళ్లిన తర్వాత మార్పులు, చేర్పులు చేసుకుంటున్నాయని వాపోతున్నారు. మారిన విషయం మంత్రులకు తెలియడం లేదని, జీవోలు విడుదలైన తర్వాత వాళ్లు అవాక్కవుతున్నారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇటీవల ప్రభుత్వం ఓ సలహాదారును నియమించింది. ఆయన నియామకం సదరు శాఖ మంత్రికి తెలియదని తీవ్ర చర్చ జరుగుతున్నది. ఆయన ఓ సమాశంలో ఉండగానే ఓ అధికారి ఈ నియామకంపై మంత్రికి సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. తన శాఖలో తనకు తెలియకుండానే సలహాదారులను నియమించడమేంటని ఆయన అసహనం వ్యక్తం చేశారని అధికారుల్లో చర్చ జరుగుతున్నది.కోడ్ పూర్తయిన నేపథ్యంలో తమను తిరిగి వెనక్కి పంపాలని పలు సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. అయితే ఎవరెవరు వెళ్తారనేది ఓ అంతుచిక్కని ప్రశ్నగా మారింది. రెవెన్యూ శాఖకు చెందిన ఓ సం ఘం నాయకులు మాట్లాడుతూ.. 'మేం జా బితా సిద్ధం చేసి పంపుతాం. మంత్రి ఆమోదిస్తారు. కానీ సీఎంవోలో మార్పులు జరుగుతాయి' అని పేర్కొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్లస్థలాల కోసం మరో పోరాటం

### - టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్18:** దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనతో పాటు అక్రిడిటేషన్లు, జర్నలిస్టుల సంక్షేమ నిధి, హెల్త్ కార్డుల సాధన కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ పిలుపునిచ్చారు. ఖమ్మంలో మంగళవా రం జరిగిన యూనియన్ ఖమ్మం, భద్రాద్రి జిల్లాల స్థాయి సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్రావుతో కలిసి మాట్లాడారు. మీడియా అకాడమీ చైర్మన్గా తాను ఉన్న సమయాన రూ.100 కోట్లతో జర్నలిస్ట్ సంక్షేమ నిధి ఏర్పాటు చేసుకోగా, రూ.15 కోట్లతో మీడియా అకాడమీ భవనం నిర్మించామన్నారు. ఈమేరకు ఖమ్మంలో జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్యపై మరో ఉద్యమం చేపట్టాలని సూచించారు. అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆది నారాయణ మాట్లడగా రాష్ట్ర నాయకులు యోగా నంద్, మేకల కళ్యాణ్చక్రవర్తి, రమేష్ హజారి, విష్ణువర్ధన్రెడ్డి, రమణకుమార్, జిల్లా కార్యదర్శి చిర్రా రవి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్లోజు శ్రీనివాస్, షఫీతో పాటు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్రెడ్డి, లింగయ్య, శెట్టి రజనీకాంత్, వనం నాగయ్య, మందుల ఉపేందర్, పిన్ని సత్యనారాయణ, ఉదయ్, శ్రీధర్శర్మ, గుద్దేటి రమేష్, ఎలమందల జగదీష్, అశోక్, జల్ది శ్యామ్, నాగరాజు, భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఆధునికంగా ఐటీఐలు

- రూ.2,324.21 కోట్లతో అభివృద్ధి చేస్తాం- ఉన్నత సాంకేతిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతాం
- టాటా టెక్నాలజీస్తో ఒప్పందం
- నైపుణ్యం లేని సర్టిఫికెట్లు పనికి రావు
- సాంకేతిక నైపుణ్యం ఉంటేనే ఉపాధి
- యువతకు తగిన నైపుణ్యాలను అందిస్తాం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**తొలి అక్షరం/ హైదరాబాద్,జూన్18:** ఐటీఐలను అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లుగా (ఏటీసీ) తీర్చిదిద్ది, యువతకు ఆధునిక శిక్షణ అందించనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్లోని మల్లేపల్లి ఐటీఐ ప్రాంగణంలో ఏటీసీ ప్రాజెక్టుకు మంత్రి శ్రీధర్బాబుతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 40, 50 ఏండ్ల కిందటి నైపుణ్యాలను ఐటీఐల్లో నేర్పిస్తున్నారనీ, వాటి వల్ల ఉపాధి లభించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తాను హైదరాబాద్లో ఇల్లు నిర్మించేటప్పుడు చాలా మంది ఇంజినీరింగ్ చేసిన వారు రూ.15, రూ.20 వేలకు పని చేస్తామని వచ్చారనీ, నిర్మాణ రంగంలో అనుభవమున్న తాపీ మేస్త్రీని సంప్రదిస్తే రూ.60 వేలు ఇస్తేనే వస్తానని చెప్పాడని గుర్తు చేశారు. నైపుణ్యం లేని పట్టాలు ఎందుకూ పనికి రావని ఆరోజే తనకు అర్థమైందని చెప్పారు. '40 లక్షల మంది యువతీ యువకులు ఉపాధి లేక రిక్రూట్మెంట్ బోర్డుల చుట్టూ తిరుగుతున్నారు. నా ఆలోచనల నుంచి వచ్చిందే ఏటీసీ సెంటర్స్.. సర్టిఫికెట్ ఉంటే సరిపోదు. సాంకేతిక నైపుణ్యం ఉంటేనే ఉపాధి లభిస్తుందని నేను నమ్ముతున్నా. దుబారు లాంటి దేశాలకు వలసలు వెళ్లకుండా ప్రభుత్వం ఉపాధి గ్యారెంటీ ఇస్తుంది. టాటా సంస్థ సహకారంతో సాంకేతిక నైపుణ్యాల కోసం రూ. 2324 కోట్లతో 65 ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నాం. ఈ శాఖ నా దగ్గరే ఉంది. నేనే స్వయంగా ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తా. మధ్య, దిగువ తరగతి కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులకు శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ చేపట్టాం' అని తెలిపారు. ఐటీఐల్లో విరివిగా చేరాలని విద్యార్థులకు ఆయన విజ్ఞప్తి చేశారు. 'మేం పాలకులం కాదు. సేవకులం అనే విషయాన్ని మర్చిపోవడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో నిరుద్యోగ సమస్య అత్యంత కీలక పాత్ర పోషించింది. నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది' అని మరోమారు స్పష్టం చేశారు.

### టాటా భాగస్వామ్యంతో ఏటీసీ ప్రాజెక్ట్

రాష్ట్రంలోని 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్)తో పదేండ్లకుగానూ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చు కుంది. ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఈ కేంద్రాల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఇందుకు 130 మంది నిపుణులను టీటీఎల్ నియమించనున్నది. ఏటీసీల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల దీర్ఘకాల (లాంగ్ టర్మ్) కోర్సుల్లో, 31,200 మందికి 23 రకాల స్వల్పకాలిక (షార్ట్ టర్మ్) కోర్సుల్లో శిక్షణ అందిస్తారు. పదేండ్లలో రాష్ట్రంలోని ఐటీఐల్లో కేవలం 1.5 లక్షల మంది మాత్రమే శిక్షణ పొందారు. ఈ ఏటీసీలతో రానున్న పదేండ్లలో నాలుగు లక్షల మంది శిక్షణ పొందుతారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చే ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.2,324.21 కోట్లు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.307.96 కోట్లు (13.26 శాతం) కాగా టీటీఎల్ వాటా రూ.2016.25 కోట్లు (86.74). ఏటీసీలు కేవలం వివిధ కోర్సుల్లో శిక్షణకే పరిమితం కాకుండా నైపుణ్యాభివద్ధి కేంద్రాలుగా పని చేస్తాయి. అలాగే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పాటు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, భారీ పరిశ్రమలకు సాంకేతిక కేంద్రాలుగానూ (టెక్నాలజీ హబ్) పని చేస్తాయి. ఏటీసీల్లో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి టీటీఎల్ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. ఏటీసీలు భవిష్యత్తులో తమ సేవలను పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు అందజేస్తాయి.

# అటు వర్షాలు..ఇటు వడగాడ్పులు!

- రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు
- ఉష్ణతాపానికి పశ్చిమ గాలులే కారణం
- స్తబ్దుగా నైరుతి రుతుపవనాలు
- 4 రోజుల్లో కదలిక వచ్చి, రాష్ట్రంలో మరింతగా విస్తరించే అవకాశాలు
- వచ్చే రెండ్రోజులు వానలతో పాటు ఉక్కపోత

**తొలి అక్షరం/అమరావతి/సాక్షి, విశాఖపట్నం, జూన్18:** రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఓ పక్క మోస్తరు వర్షాలు కురుస్తుండగా, మరోపక్క వడగాడ్పులూ వీస్తున్నాయి. జూన్ మొదటి వారం వరకు దడ పుట్టించిన వడగాడ్పులు ఆ తర్వాత నైరుతి రుతుపవనాల ఆగమనంతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పగటి ఉష్ణోగ్రతలు, వడగాడ్పులు గణనీయంగా తగ్గాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు మళ్లీ ఊపందుకొని, వడగాడ్పులు వీస్తున్నాయి. వాస్తవానికి నైరుతి రుతుపవనాలు ఆరంభంలో ఆశాజనకంగానే ప్రభావం చూపాయి.గత వారంలో ఉత్తరాంధ్రకు విస్తరించాయి. అప్పట్నుంచి ముందుకు కదలకుండా స్తబ్దుగా ఉండిపోయాయి. దీంతో వర్షాలు అరకొరగానే కురుస్తున్నాయి. ఎక్కడైనా కొన్ని చోట్ల మినహా అనేక చోట్ల తేలికపాటి జల్లులు పడుతున్నాయి. ప్రస్తుతం కోస్తాంధ్రపైకి పశ్చిమ గాలులు వీస్తుండడం, కోస్తా వైపు రుతుపవనాలు విస్తరించకపోవడం వంటి కారణాల వల్ల మళ్లీ ఉష్ణోగ్రతలు పెరిగి



వడగాడ్పులకు దోహద పడుతున్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.ప్రస్తుత కోస్తాంధ్రలో కొన్నిచోట్ల సాధారణంకంటే 4 నుంచి 5 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న ఒకట్రెండు రోజులు ఇదే వాతావరణం కొనసాగుతుందని, ఫలితంగా పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో వడగాడ్పులకు ఆస్కారం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) సోమవారం ఒక నివేదికలో వెల్లడించింది. విశాఖపట్నం జిల్లాలోనూ వడగాడ్పుల అనుభూతి కలుగుతుందని పేర్కొంది.

### నేడు, రేపు తేలికపాటి వర్షాలు..

వచ్చే 4 రోజుల్లో నైరుతి రుతుపవనాల్లో కదలిక వచ్చి, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్, ఒడిశా, బెంగాల్, బీహార్, కోస్తాంధ్ర అంతటా విస్తరించేందుకు అనువైన పరిస్థితులు నెలకొన్నాయి. మరోపక్క గోవా నుండి దక్షిణ కోస్తాంధ్ర వరకు ఉన్న ద్రోణి సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్లు, 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఉంది. వీటన్నంటి ప్రభావంతో రానున్న రెండు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాగశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.అదే సమయంలో పలు ప్రాంతాల్లో వడ గాలులు కూడా వీస్తాయని తెలిపింది. మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, నంద్యాల, తిరుపతి, విజయనగరం, కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోను, బుధవారం అల్లూరి, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, పార్వతీపురం మన్యం, కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, కర్నూలు, శ్రీసత్యసాయి జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు ఆస్కారం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.మరోవైపు గంటకు 40 – 50 కిలోమీటర్ల వేగంతో ఈదరు గాలులు వీస్తాయని, అక్కడక్కడ పిడుగులు పడే ప్రమాదం కూడా ఉందని ఐఎండీ హెచ్చరించింది. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు చిత్తమూరు (తిరుపతి)లో 4.2 సెంటీమీటర్లు, నెమలికల్లు (పల్నాడు)లో 3.9, మంగళగిరి (గుంటూరు)లో 3.5, ఎస్.కోట (విజయనగరం)లో 3.5, నగరి (చిత్తూరు)లో 2.1 సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైంది.

# వైద్యారోగ్యశాఖలో ప్రక్షాళన

### - మూడు రకాల టాస్క్ ఫోర్స్ల ఏర్పాటు : మంత్రి దామోదర



**తొలి అక్షరం/ హైదరాబాద్,జూన్18:** వైద్యారోగ్యశాఖలో ప్రక్షాళన మొదలుపెట్టినట్టు ఆ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.మంగళవారం హైదరాబాద్లో మీడియా ప్రతినిధులతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ ప్రక్షాళనతో ఒకట్రెండు సంవత్సరాల్లో స్థిరమైన మార్పులు కనిపిస్తాయని చెప్పారు. మూడు రకాల టాస్కోర్ఫ్లను ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. ప్రయివేటు ఆస్పత్రుల పర్యవేక్షణ ( క్లినికల్ ఎస్టాబ్లిష్), ఫార్మా పర్యవేక్షణ (డ్రగ్స్ నియంత్రణ), ఆహార నాణ్యత పర్యవేక్షణ కోసం టాస్క్ ఫోర్స్లు పని చేస్తాయని తెలిపారు. ప్రభుత్వాస్పత్రుల్లో మౌలిక వసతుల కల్పన కోసం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. గర్భిణీలు, బాలింతలకు మరింత ఉపయోగపడే విధంగా కేసీఆర్ కిట్లో మార్పులుంటాయని చెప్పారు. ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ లక్ష్యంగా కొత్తగా 75 ట్రామా కేర్ సెంటర్లు నెలకొల్పనున్నట్టు తెలిపారు. ప్రభుత్వాస్పత్రులను, రోగ నిర్ధారణ కేంద్రాలకు అనుసంధానించడం ద్వారా రోగులకు మరింత మెరుగైన సేవలందిస్తామన్నారు.

### అవసరం లేకుండా మెడికల్ కాలేజీల ఏర్పాటు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాంతాల వారీగా సర్వే చేయకుండా అవసరం లేకపోయినా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఇచ్చిందని మంత్రి దామోదర రాజనర్సింహ విమర్శించారు. దీంతో ఆ మెడికల్ కాలేజీల్లో ప్రొఫెసర్లు కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. వైద్య వృత్తి నెమ్మదిగా పెరగాల్సిన వృత్తి అని ఆయన అభిప్రాయపడ్డారు. అలా కాకుండా మాజీ సీఎం కేసీఆరే డాక్టర్ అయ్యాడనీ, ఆయనే ఇంజినీర్ అయ్యాడని ఎద్దేవా చేశారు. కరోనాకు పారాసిటామల్ను సిఫారసు చేసిన కేసీఆర్, కాళేశ్వరానికి డిజైన్ చేసేశారని విమర్శించారు. హైదరాబాద్లో నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం కోసమంటూ గత ప్రభుత్వం రూ.9 వేల కోట్లరూపాయలను రుణంగా తీసుకున్నదని చెప్పారు. వాటిని 21 అంతస్థుల నుంచి 14 అంతస్థులకు తగ్గించారని తెలిపారు. ప్రజలకు వైద్యరంగం మరింత మెరుగైన సేవలందించేలా రెగ్యులేటరీ పవర్స్ అమలు చేయనున్నట్టు తెలిపారు.

# పీఎం కిసాన్ నిధుల విడుదల

**తొలి అక్షరం/వారణాసి,జూన్18:** ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 17వ విడత వాయిదా సొమ్ము 20 వేల కోట్ల రూపాయల నిధులను ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం విడుదల చేశారు. లోక్సభ ఎన్నికలైన తర్వాత తొలిసారిగా ప్రధాని వారణాసిని సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కిసాన్ సమ్మాన్ సమ్మేళనంలో 9.26 కోట్ల మంది రైతులు లబ్ధి చేకూరే నిధులను నేరుగా వారి ఖాతాల్లోకి విడుదల చేశారు.



# ప్రభుత్వంతో మాట్లాడి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం

**- టివైజెఎఫ్ ఛాంబర్ కమిటీ ఛైర్మన్ పి.వి ప్రభాకర్ రావు - టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్,డాక్టర్ తనుగుల జితేందర్ రావు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్18:** ఈ పోటీ ప్రపంచంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తామేంచుకున్న రంగాల్లో ధైర్యంగా ముందడుగు వేస్తే విజయం తథ్యం అని టీవైజెఎఫ్ చాంబర్ కమిటీ చైర్మన్ పి.వి ప్రభాకర్ రావు అన్నారు.సోమవారం హైదరాబాదులో జరిగిన టివైజెఎఫ్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తన పలుకుబడి మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.అంతే కాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు అవకాశం ఉన్న దగ్గర డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనకు కృషి చేస్తానని అన్నారు.అంతే కాకుండా టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్,డాక్టర్ తనుగుల జితేందర్ రావు ని ఆయన అభినందించారు. అహర్నిశలు,24 గంటలు యూనియన్ జర్నలిస్టుల సమస్యలపై ఆలోచించే జితేందర్ రావు ఆలోచనలను ఆయన అభినందించారు. రాష్ట్ర నాయకత్వానికి జిల్లాల నాయకత్వాలకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు.ఈ సందర్భంగా నూతనంగా యూనియన్ లో చేరిన జర్నలిస్టులకు




అభినందనలు తెలిపారు.అనంతరం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు,డాక్టర్ తనుగుల జితేందర్ రావు మాట్లాడుతూ...రాష్ట్రంలోని వర్కింగ్ యూనియన్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో ముందు ఉంటామనీ డాక్టర్ తనుగుల జితేందర్ రావు అన్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తమ యూనియన్ ముందు వరసలో ఉంటుందని అన్నారు.అక్రిడేషన్, నాన్-అక్రిడేషన్ అన్న తేడాలతో నూతనంగా జర్నలిజం లోకి వస్తున్న జర్నలిస్టులను నిరుత్సాహ పరుస్తున్నారని ఆయన నిరసన వ్యక్తం చేశారు.తమ యూనియన్ లో అలాంటి తేడాలు ఉండవని ఆయన అన్నారు.అర్హత కలిగిన మహిళా జర్నలిస్టులు జర్నలిజంలోకి రావడం ఎంతో శుభప్రదం అని ఆయన ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. పురుషులతో పోటీపడి మహిళా జర్నలిస్టులు సమస్యలను వెలుగు లోకి తేవడంలో తాము సైతం ముందుకు రావడం అభినందనీయమన్నారు.అర్హత కలిగిన అక్రిడేషన్,నాన్అక్రిడేషన్ జర్నలిస్టులకు సమ న్యాయం తమ యూనియన్ లో ఉంటుందని అన్నారు. ఉత్సాహం కలిగిన నూతన జర్నలిస్టులను యూనియన్లో చేరడానికి ఆహ్వానిస్తున్నామని ఉత్సాహం కలిగిన వారు తమ యూనియన్ లో చేరవచ్చని పిలుపునిచ్చారు.తమ యూనియన్ జర్నలిస్టుల తరపున త్వరలోనే ప్రభుత్వ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసుకొని తమ యూనియన్ జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన రాయితీలు,ఉపయోగాలను కచ్చితంగా అందేలా కృషి చేస్తామని అన్నారు.టీవైజెఎఫ్ యూనియన్ లో ఇప్పటివరకు ఉన్న జిల్లాల బాడీ నాయకత్వం సమన్వయంతో ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా ప్రతి జిల్లాల అధ్యక్షులను అభినందించారు.నూతనంగా టీవైజెఎఫ్ యూనియన్ లో చేరిన జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో టీవైజెఎఫ్ రాష్ట్ర నాయకులు,జిల్లాల నాయకులు,మహిళా జర్నలిస్టు సోదరీమణులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కానుకగా షు

**- 274 ప్రభుత్వ పాఠశాలలో 53 వేల విద్యార్థులందరికీ షూలు పంపిణీ - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూన్18:**జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు నేను పాదయాత్ర చేస్తూ జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ షూలు ఇప్పిస్తానని చెప్పినట్లుగా నేడు నియోజకవర్గంలోని 274 పాఠశాలలోని 53 వేల పైచిలుకు విద్యార్థులందరికీ షూ ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు.ఆగస్టు చివరి లోగా మా కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను కమిటీలుగా వేసి ఆయా గ్రామాలలో ఉన్న పాఠశాల వెళ్లి విద్యార్థుల సైజులు




తీసుకొని విద్యార్థులకు షూలు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో జడ్చర్ల లోనే మొదటిదని అన్నారు.ఇంతకు ముందులాగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎలాగైతే విద్యను అభ్యసించే వారు ఆ విధంగానే పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ వారం రోజులలో పాఠశాలలో నా స్నేహితుల సహకారంతో 20 మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. అలాగే 20 టీవీలు కూడా తెప్పించాము. ఎన్నికల కోడ్ ఉండడం వల్ల వాటిని పాఠశాలలో అమర్చలేకపోయాము,త్వరలో ఆ టీవీలను పాఠశాలలో అమర్చి విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్చుకోవడానికి, ఆన్లైన్ క్లాసులు వినడానికి ఉపయోగపడేలా చేస్తామని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు.గత నెలలో జరిగిన ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 తారీకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఖచ్చితంగా జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేస్తామని తెలిపారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు.

# మున్సిపాలిటీ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్

**- ఎమ్మెల్యేకి వినతి పత్రం అందించిన మున్సిపల్ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు ఆకుల వేంకటేష్**

**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూన్18:** జడ్చర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని కోరుతూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డిని జడ్చర్ల క్యాంపు కార్యాలయంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అనుబంధం స్థానిక పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఘనంగా సన్మానించారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎమ్మెల్యే ను కలిసి మున్సిపల్ కార్మికులు వినతి పత్రం అందజేశారు.రాష్ట్రంలో మున్సిపాలిటీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయుటకు తమరి ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ని కోరారు.మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్



ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి మున్సిపాలిటీ కార్మికులు తీసుకెళ్లారు,అలాగే ప్రభుత్వం నిర్ణయించబోయే పి.ఆర్.సిలో కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని,అలాగే జీవో నెంబర్ 60,63లో సూచించిన విధంగా జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కేటగిరీలవారిగా వేతనాలు అమలు చేయించాలని జడ్చర్ల కమిషనర్ ఆదేశించాలని ఎమ్మెల్యే కు కార్మికులు తెలిపారు.కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఎమ్మెల్యే దృష్టికి తీసుకు పోయినందుకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పందిస్తూ,రాబోయే2,3రోజులలో మున్సిపాలిటీ కార్మికులతో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసుకొని మీ యొక్క సమస్యలన్నీ సంపూర్ణంగా వింటూ మీ సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాద్మి శివకుమార్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు మీనాజుద్దీన్, మాజీ ఎంపీపీ నిత్యానందం,యూనియన్ నాయకులు, కార్మికులు జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్,పట్టణ కమిటీ అధ్యక్షుడు మహేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ,కే కృష్ణ, ఉపాధ్యక్షులు,అలివేలు,అంజమ్మ,కేశవులు, విజయకుమార్,ఫిట్టర్ యాదయ్య,ఎలక్ట్రీషియన్ ఎండీ కరీమ్,వాటర్ మెన్,ఎమ్ వెంకటయ్య, చంద్రమౌళి,బెల్లం జయమ్మ,అనురాధ,అనూష,అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్కల దాడిలో 42 రోజులు పసి బాలుడు మృతి

**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూన్18:** ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన దర్శనం వెంకన్న,రేణుక దంపతులకు మొదటి కాన్పులో కుమారుడు పుట్టగా అనారోగ్యంతో మృతి చెందాడు.రెండవ సారి జన్మించిన కుమారుడు ఉన్నాడు.మూడవ కాన్పు కోసం రేణుక పుట్టిల్లు తొర్రూర్ మండలం మడిపల్లి గ్రామానికి వెళ్ళింది.మళ్లీ కుమారుడు జన్మిం చాడు. కాగా సంబంధిత బాబు జన్మించి 42 రోజులు.పుట్టింట్లో బాబును తల్లి రేణుక సోమవారం ఇంటి ముందు పడుకోపె ట్టింది.ఇంట్లో ఉన్న గ్యాస్ పొయ్యి పై ఉడుకుతున్న వంటను చూడడానికి వెళ్ళింది.ఈలోగా పిచ్చికుక్క



వచ్చి చిన్నారి బాబును తీవ్రంగా కరచింది.దీంతో తీవ్ర గాయా లయ్యాయి. కుటుంబ సభ్యులు పరిసర వ్యక్తులు ఆ పసివాడిని తొర్రూర్ లోని ఆసుప త్రికి తరలించారు.వరంగల్ ఎంజీఎం కు వెళ్లాలని ఆసుపత్రి వారు సూచించడంతో వెంటనే ఎంజీఎం కు తరలించారు.చికిత్స పొందుతూ అదే రాత్రి బాబు మృతి చెందాడు.

# శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో అన్నదన కార్యక్రమం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్18:**బక్రీద్ పండుగను పురస్కరించు కుని సోమవారం విద్యానగర్ లో శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి పారిశుధ్య కార్మికులకు,పేదలకు అన్నదానము చేశారు.విశేషమైన రోజుల్లో తాము పేదలకు అన్నదానం,అల్పాహార వితరణ చేస్తుంటామని,కుల,మతాలకు అతీతంగా అన్ని పండుగలకు ఏదో ఒక సేవా కార్యక్రమాలు చేస్తుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రమణ,లలిత,మాధవి పద్మ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం

**- జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పల్ల మాలతి రెడ్డి**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్18:**కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు సమన్యాయం సాధ్యమని జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పల్ల మాలతి రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని పెద్దనాగరం స్టేజ్ గ్రామంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం లోని అన్ని వర్గాలకు వినూత్నమైన సంక్షేమ పథకాలు కార్యక్రమాల ద్వారా ఫలాలు దక్కుతాయని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలను అవగాహన కల్పించడంతోపాటు తద్వారా అర్హులైన వారు లబ్ధి పొందేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తపై ఉందని చెప్పారు.దేశ చరిత్రలోనే ఎక్కడ ఏ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చిన మూడు నెలలలోనే ఇచ్చిన 6 గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత లేదని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లు సమన్వయంతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు వినూత్నమైన సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రణాళికబద్ధమైన రీతిలో ముందుకు వెళ్తున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రైతును రాజుగా చేయాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

# ప్రయివేటు పాఠశాలల్లో అధిక ఫీజు వసూళ్ళని నియంత్రించాలి

**- టియస్ విఎన్ జెఏసి నాయకులు పంతం విజయేందర్**

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్18:** తొర్రూర్ డివిజన్ కేంద్రం లో ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్న ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి నిరుద్యోగ జెఏసి రాష్ట్ర నాయకులు పంతం విజయేందర్ అన్నారు.తొర్రుర్ డివిజన్ కేంద్రం లో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశం లో వారు మాట్లాడుతూ...విద్యను వ్యాపారంగా మలుచుకొని కొన్ని ప్రయివేట్ పాఠశాలలను యజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజు భారాన్ని మోపుతూ,పాఠ్యపుస్తకాలు అల,టై బెల్టులు పేరుతో వేలాది రూపాయల దండుకుంటున్నారు అందుకే తక్షణమే అధిక ఫీజు వసూళ్లు ను విద్యాశాఖ అధికారులు నియంత్రించాలని కోరారు లేని పక్షంలో మా సంఘాల ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల ముందు ధర్నా కార్యక్రమంలు నిర్వహిస్తాయమని హెచ్చరించారు.సంఘము నాయకులు శ్రీనివాస్, ప్రావీ కీర్తన తదితరులు పాల్గొన్నారు.



# మట్టి మాఫియా..పత్రికా విలేఖరికి బెదిరింపులు

**-బైండోవర్ చేసిన తాసిల్దార్..మరోసారి జరిగితే లక్ష రూపాయలు జరిమానా**



**తొలి అక్షరం/తిరుమలయపాలెం,జూన్18:** తిరుమలాయ పాలెం మండలం ముజాహిద్ పురం గ్రామం నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న వ్యక్తులపై తాసిల్దార్ బైండోవర్ కేసు నమోదు చేశారు. తిరుమలాయపాలెం మండలానికి చెందిన పత్రికా విలేకర్ అక్రమ మట్టి తరలింపు విషయం తెలుసుకొని ఫొటోస్ తీస్తుండగా ఓ ఇద్దరు వ్యక్తులు మట్టి తోలకాలపై ప్రశ్నించిన పత్రికా విలేకర్ కొలిశెట్టి వేణును బెదిరింపులకు పాల్పడి అసభ్య పదజాలంతో దూషించడంతో తాసిల్దార్ కార్యాలయంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించి వారి ఇరువురుపై బైండోవర్ కేసు నమోదు చేయడంతో పాటు మరోసారి జరుగుతే లక్ష రూపాయల జరిమానా విధిస్తామని చెప్పి కేసు నమోదు చేయడం జరిగింది.

# బీజేపీ నాయకులను విడుదల చేయాలి



**తొలి అక్షరం/పాపన్న పేట,జూన్18:** మెదక్ పట్టణం లో అక్రమంగా అరెస్టు చేసిన బీజేపీ నాయకులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ మంగళ వారం పాపన్న పేట డిప్యూటీ తహసీల్దార్ విజయ లక్ష్మి కు వినతి పత్రం సమర్పించారు. మండల బీజేపీ అధ్యక్షులు బీకొండ రాములు మాట్లాడుతు మెదక్ లో జరిగిన సంఘటన లో పోలిసులు ఏక పక్షంగా వ్యవహ రిస్తూ జిల్లా అద్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ను జైలు నుండి బయటకు రాకుండా చూస్తున్నారని మండి పడ్డారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు బొక్కల భాగేష్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి వడ్ల భాగేష్ , పట్టణ అధ్యక్షులు సుంకరికిష్టయ్య నాయకులు చంద్రశేఖర్ ఏసు లక్ష్మణ్ దుర్గయ్య మల్లేశం విట్టల్ వెంకట్ శ్రవణ్ఇతరులు పాల్గొన్నారు.

# కమిషన్ల వెనుక రాజకీయ కుట్రలు

**- విద్యుత్ ఒప్పందాల్లో ఒక్క పైసా నష్టం జరగలేదు : మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్18:**సీఎం రేవంత్ ప్రభుత్వం.. గత బీఆర్ఎస్ సర్కారుపై నిందలు వేయటానికి, మాజీ సీఎం కేసీఆర్పై బురదజల్లడానికే విచారణ కమిషన్లను వేసిందని మాజీ మంత్రి జి.జగదీశ్రెడ్డి అన్నారు.వాటి వెనుక రాజకీయ కుట్రలు దాగున్నాయని ఆయన విమర్శించారు. మంగళవారం హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూతమ ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ ఒప్పందాల్లో ఒక్క పైసా నష్టం వాటిల్లలేదని స్పష్టం చేశారు. ఈ అంశంపై నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ చైర్మెన్తో మీడియా సమావేశం ఏర్పాటు చేయించారని చెప్పారు. గతంలో కాంగ్రెస్, బీజేపీ నేతలు మాట్లాడిన మాటలనే ఆ సందర్భంగా చైర్మెన్ చెప్పారని విమర్శించారు. తద్వారా ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపేందుకు ప్రయత్నించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ నేత కేసీఆర్ తన లేఖలో అన్ని విషయాలనూ స్పష్టం చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన్ను ఏమీ చేయలేమనే ఉద్దేశంతోనే ప్రభుత్వం మీడియాకు లీకులనిచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఛత్తీస్గఢ్ ఒప్పందంతో రూ.6 వేల కోట్ల నష్టం కాదు, అంతకుమించి లాభం జరిగిందని జగదీశ్రెడ్డి వివరించారు.



# ప్రమాదకరంగా కరెంట్ తీగలు

**- వర్షం వస్తే కరెంట్ తీగల నుండి చెట్లకు విద్యుత్ సరఫరా**

**- ఎంపీడీవో కార్యాలయం ఎదురుగానే ఘటన**

**- పట్టింపు లేని విద్యుత్ శాఖ అధికారులు**

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్18:** నర్సింహులపేట మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ప్రమాదకరంగా కరెంట్ తీగలు ఉన్న విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఏపుగా పెరిగిన చెట్లకు రోడ్డుకు అడ్డంగా వంగి, కరెంటు తీగలకు చెట్ల కొమ్మలు అలుముకున్నాయి.



ప్రమాదకరంగా మారిన విద్యుత్ లైన్ అని తెలిసిన పట్టించుకొని విద్యుత్ శాఖాధికారుల కారణంగా ప్రజలు భయంతో బతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా వర్షాకాలం ఆరంభం కావటంతో కరెంట్ తీగల నుండి చెట్లకు విద్యుత్ సరఫరా సులభంగా పాకుతుంది. రోడ్డు పక్కన విద్యుత్ తీగలు చెట్లకు ఆనుకుని ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. విద్యుత్ వైర్ల బారిన మూగ జీవాలు పడితే అవి మరణించే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోక ముందే సంబంధిత అధికారులు శ్రద్ధ వహించి విద్యుత్ వైర్లను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

# వర్షం కోసం గ్రామాల్లో పూజలు

**-ముఖం చాటేసిన వరుణుడి కోసం ఎదురుచూపులు**

**-ఎర్రగడ్డ గ్రామంలోని బొడ్రాయికి జలాభిషేకం**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్18:** రాష్ట్రంలో దాదాపు అన్ని జిల్లాల్లో తొలకరి వర్షాలు కురుస్తున్నాయి.రైతులంతా వ్యవసాయ పనుల్లో బీజీ అయిపోయారు.కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాత్రం వరుణ దేవుడి కటాక్షం కోసం జనం పూజలు చేస్తున్నారు.ముఖం చాటేసిన వరుణుడి కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.వర్షాలు కురవాలని గ్రామాల్లో పూజలు



చేస్తున్నారు.పొలాలను దున్ని విత్తనాలు నాటి తొలకరి వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతులకు వాన దేవుడు కరుణించడం లేదు జూన్ నెలంతా గడిచిపోతుది.అనుకున్న స్థాయిలో వర్షాలు పడడం లేదు.దీంతో రైతుల్లో ఆందోళన మొదలైంది.వరుణ దేవుడి రాకకోసం ఆత్రుతగా ఎదురుచూస్తూ కలత చెందుతున్నారు.నెల రోజులుగా ఆశించిన వర్షాలు లేకపోవటంతో ఖమ్మం జిల్లా లొ ని తిరుమలాయపాలెం మండల పరిధిలో ఎర్రగడ్డ గ్రామంలో వరుణ దేవుడికి పూజలు చేస్తున్నారు.వర్షం మీదే ఆధారపడి విత్తనాలు నాటిఎదురుచూస్తున్నారు రైతులు.సీజన్ దాటిపోతుండడంతో వర్షాభావ పరిస్థితులు తీవ్ర నిరాశ మిగిలుస్తున్నాయి.దీంతో వర్షం కోసం జనం పూజలు చేస్తున్నారు.ఎర్రగడ్డ గ్రామంలో వర్షాలు కురవాలని తీరు తీరుగా పూజలు చేస్తున్నారు.మొదట గ్రామంలో పిల్లలు, పెద్దలు అంతా కలిసి గ్రామ నడిబొడ్డున ఉన్నటువంటి బొడ్రాయికి జలాభిషేకాలు చేశారు.ఇలా పూజలు చేస్తే వర్షాలు కురుస్తాయన్నది స్థానికుల నమ్మకం.

# బస్ భవన్‌లో చర్చకు రెడీ

**- ఐటీఐఎం టెండర్లను బయటపెట్టండి**

**- పొన్నం మౌనంపై అనుమానాలు**

**- చలో మొబిలిటి సంస్థతో ఆర్టీసీ బేరసారాలు!**

**- మూడురోజుల్లోనే అధికారుల అధ్యయనమా?**

**- డాక్యుమెంట్లు చూపకుంటే కోర్టుకెళ్తాం: బీఆర్ఎస్ నేత క్రిశాంక్**

**తొలి అక్షరం/ హైదరాబాద్,జూన్18:** మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో క్రిశాంక్ మాట్లాడుతూ ఐటీఐఎంకు 2022లో టెండర్లు పిలిస్తే ఆరు కంపెనీలు వచ్చాయని, వాటిని 2023లో రద్దు చేశారని తెలిపారు.తిరిగి 2024లో టెండర్లు పిలిస్తే మూడు కంపెనీలు వచ్చాయని, వాటిని ఫిబ్రవరి 29న రద్దు చేశారని చెప్పారు. సేవలు సంతృప్తిగాలేవని టెండరు రద్దు చేశాక అధికారులు మార్చి 4న అదే సంస్థ తో రేటుపై సంప్రదింపులు ఎలా చేశారని నిలదీశారు. ఆర్టీసీ




అధికారులు చెబుతున్నట్టుగా మూడు రోజుల్లోనే వివిధ రాష్ట్రాల్లో అధికారుల బృందం పర్యటించిందా..? ఏ అధికారులు పర్యటించారో, వారు ఏం అధ్యయనం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.మూడు రోజుల్లోనే ఆ సంస్థకు టెండరు ఇవ్వాలనే నిర్ణయానికి ఎలా వచ్చారని ప్రశ్నించారు. ఇందులో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హస్తం ఉందని ఆరోపించారు. ఈ విషయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించకపోవడంపై అనుమానాలు వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల ప్రభుత్వంగా మారిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రతినిధి బృందం బస్ భవన్‌కు రావడానికి సిద్ధంగా ఉందని, టెండర్లు, చలో మొబిలిటి సంస్థ సమర్పించిన పత్రాలు, అధికారుల బృందం పర్యటనకు సంబంధించిన డాక్యుమెంట్లను చూపించాలని అధికారులను కోరారు. టెండర్లలో పారదర్శకత పాటించడానికి డాక్యుమెంట్ల చూపించాలని, లేదంటే విచారణ కోసం తాము కోర్టు వెళ్తామని చెప్పారు.

# జూరాలకు తగ్గిన వరద

**- 3,807 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో.. 2,881 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదు**

**తొలి అక్షరం/ గద్వాల, జూన్ 18 :** జూరాల ప్రాజెక్టుకు వరద తగ్గుముఖం పట్టింది. మంగళవారం ప్రాజెక్టుకు 3, 807 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా అవుట్‌ఫ్లో 2,88 1 క్యూసెక్కులుగా నమోదైనట్లు అధికారులు తెలిపారు.జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8.949 టీఎంసీలకు చే రుకున్నది. నెట్టెంపాడ్ లిఫ్ట్‌కు 810 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్–1కు 650 క్యూసెక్కులు, లిఫ్ట్–2కు 84 4 క్యూసెక్కులు, కోయిల్‌సాగర్ లిఫ్ట్‌కు 315 క్యూసెక్కులు, సమాంతర కాల్వకు 966 క్యూసెక్కుల నీటి ని విడుదల చేస్తున్నారు. **ఆర్డీఎస్‌కు స్వల్ప వరద... అయిజ, జూన్ 18 :** ఆర్డీఎస్ ఆనకట్టకు మంగళవా రం 2,357 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉండగా, అవుట్ ఫ్లో 2,357 క్యూసెక్కులు సుంకేసుల బ్యారేజీకి చేరుతున్నదని ఏఈ రాందాస్ తెలిపారు. ప్రస్తుతం ఆనకట్టలో 8.4అడుగుల నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు.**తుంగభద్ర డ్యాంకు..**టీబీ డ్యాంకు ఇన్‌ఫ్లో 770 క్యూసెక్కులు ఉండగా, అవుట్ ఫ్లో 1,752 క్యూసెక్కులుగా నమోదైంది. డ్యాంలో ప్రస్తుతం 5.979 టీఎంసీల నిల్వ ఉన్నట్లు అధికారి రాఘవేంద్ర తెలిపారు.



# ఐటీ కంపెనీలకు కార్మిక చట్టాల సడలింపు సరికాదు

**- ఆ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలి- కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఐ.రాణి కుముదినికి సీఐటీయూ వినతి**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్18:**ఐటీ కంపెనీల్లో కార్మిక చట్టాల సడలింపు సరిగాదనీ, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు వారు మంగళవారం హైదరాబాద్లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఐ.రాణికుముదినికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కనీస వేతనాలు పెంచకుండా యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గటం, మోడీ సర్కారు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తామని పత్రికలకు లీకులివ్వడం, ఐటీ పరిశ్రమలకు కార్మిక చట్టాల నుంచి మినహాయింపునివ్వడం వంటి కార్మిక వ్యతిరేక చర్యలను వీడాలని కోరారు. పని వేళలు, పని ప్రదేశంలో భద్రత, రవాణా సౌకర్యాలు, వేతనాలు, మహిళా ఉద్యోగుల భద్రతకు సంబంధించి షరతులను అమలు చేయాలనే నిబంధన నుంచి మినహాయింపు ఇవ్వడం దారుణ మన్నారు. సౌకర్యాల కల్పన అమలుపై ఐటీ పరిశ్రమల్లో కార్మిక శాఖ ఎందుకు తనిఖీలు చేయడం లేదని అడిగారు. రాత్రి షిఫ్టుల కారణంగా మహిళలు ఎక్కువగా అసౌకర్యానికి గురవుతున్నారనీ, అం దుకే చాలామంది షిఫ్ట్ డ్యూటీలను ఇష్టపడరని తెలిపారు. కంప్యూటరైజేషన్, పరిశ్రమల్లో అధునాతన యంత్రాల ఆవిష్కరణ జరిగినపుడు పనిగంటలు తగ్గాలి గానీ పెరగడమేంటని ప్రశ్నించారు.

# స్మార్ట్‌సిటీ పనుల్లో భారీగా అవినీతి

**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్, జూన్ 18:** 'కరీంనగర్‌లో చేపట్టిన స్మార్ట్‌సిటీ పనుల్లో భారీగా అవినీతి జరిగిందని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.తెలంగాణచౌక్‌లోని ఇందిరాచౌక్ సుందరీకరణకు కోటి 30లక్షల బిల్లు ఉంటే అదనంగా 50 లక్షల ఖర్చు అయినట్లు చెబుతున్నారని.. జంక్షన్ల సుందరీకరణ, ఇతర అభివృద్ధి పనుల్లో జరిగిన అవినీతిపై విజిలెన్సు విచారణ జరుగుతోందన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌ను కూడా విచారణకు ఆదేశించామని, విచారణ తర్వాత చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంగళవారం ఆయన కలెక్టరేట్ సమావేశమందిరంలో కరీంనగర్ నగరపాలక సంస్థ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నగరపాలక సంస్థకు గత ప్రభుత్వం 132 కోట్ల సీఎం హామీ నిధులు మంజూరు చేసిందన్నారు. ఇంజనీరింగ్ అధికారులు చేపట్టిన 80 పనులు జరుగగా, ఇంకా కొన్ని పనులు ప్రారంభం కానివి ఉన్నాయన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులపై ఈఈ స్థాయి అధికారి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో భాగంగా నగరంలో 22 వైఫై హాట్‌స్పాట్‌లను ఏర్పాటు చేశారని, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరముందని అన్నారు. టెక్నాలజీ కంపోనెంట్ కింద 98 కోట్లతో కమాండ్ కంట్రోల్ నుంచి 700 సీసీ కెమెరాలు, ఆడియో, సౌండ్ సిస్టమ్, టెలివిజన్ ప్రజెంటేషన్, సెన్సిటివ్ ప్రాంతాల్లో అలారం లాంటి ఏర్పాటు కోసం కేటాయించారని, వాటి ద్వారా ప్రజలు భవిష్యత్‌లో ప్రయోజనం పొందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత పేదల భూమిని ఆక్రమించి ఉంటే స్వేచ్ఛగా ఫిర్యాదు చేసుకోవచ్చని చెప్పామన్నారు. ఈరోజు చాలా మందిపై చర్యలు తీసుకోవడంతో సత్ఫలితాలు వచ్చాయని తెలిపారు. ఈ విషయంలో రాజకీయ జోక్యం ఉండకుండా వాతావరణం కల్పించామన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని అధికార దుర్వినియోగంతో అనుమతి తీసుకుని అక్రమంగా నిర్మించిన భవనాల వివరాలను తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించామని చెప్పారు. ప్రజలు అలాంటి వాటి వివరాలను అధికారులకు తెలిపి ప్రభుత్వ స్థలాలు కాపాడుకోవాలని మంత్రి ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు




చేసినట్లు ఆధారాలు లభిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. **అనుమతిలేని నిర్మాణాలపై సమగ్ర విచారణ...** అనుమతి లేకుండా నిర్మించిన కట్టడాలపై సమగ్ర విచారణ చేయాలని జిల్లా యంత్రంగానికి ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. శానిటేషన్‌లో వెహికిల్ మేనేజిమెంట్ సిస్టమ్ తదితర అంశాలపై చర్చించామని అన్నారు. కలెక్టర్ వచ్చే వారం నుంచి నగరపాలక సంస్థలోని ఒక్కో విభాగంపై సమీక్ష జరిపి లోటుపాట్లను గుర్తించాలని చెప్పామన్నారు. నగరంలో అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లు వాటికి సంబంధించిన ఎంబీ రికార్డు చేసిన వారికి వరుసక్రమంలో బిల్లులు చెల్లించాలని, ముందు పనులు పూర్తిచేసిన వారికి బిల్లులు ఇచ్చిన తర్వాతే క్రమపద్ధతిలో బిల్లులు ఇవ్వాలని ఆదేశించామన్నారు. టాస్క్‌ఫోర్స్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని మున్సిపల్‌కి సంబంధించిన ప్రజల గ్రీవెన్స్, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ సమస్యలను పరిష్కరించేలా చూడాలని ఆదేశించామని అన్నారు. నగరంలో తాగునీటి అంశంపై అధికారులతో చర్చించామని చెప్పారు. 1,700 మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేశారని, నగరంలో మహిళా శక్తిని బలోపేతం చేస్తామని మంత్రి పొన్నం తెలిపారు.**త్వరలోనే మానేరు రివర్ ఫ్రంట్ పనులు పూర్తి..** మానేరు రివర్ ఫ్రంట్ ఫేజ్-1లో 72శాతం పనులు పూర్తయ్యాయని, ఫేజ్-2లో డ్రైనేజీ సిస్టమ్‌ను చేర్చామని, వర్షాలు పడకముందే ఆ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించామని చెప్పారు. టూరిజం ప్రాజెక్టు కింద గత ప్రభుత్వం 100 కోట్లు నిధులు కేటాయించి 30 కోట్లు మంజూరు చేసిందని, అందులో ఐదు కోట్లు మాత్రమే ఖర్చయ్యాయని అధికారులు నివేదిక ఇచ్చారని మంత్రి తెలిపారు. త్వరగా ప్రాజెక్టు పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలో నగరంలో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా సిగ్నల్ లెస్ జంక్షన్లను రూపొందించగా 30 చోట్ల సిగ్నల్స్ ఏర్పాటు చేశారన్నారు. అందులో ఆరు ప్రాంతాల్లో మాత్రమే అవి పనిచేస్తున్నాయని అన్నారు. ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థపై పునఃసమీక్ష చేస్తామని చెప్పారు. నగరంలో ఎలాంటి తప్పులు జరిగినా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెద్దమొత్తంలో బకాయిలున్న బడా వ్యక్తుల నుంచి, సంస్థల నుంచి రావల్సిన పన్నులను వసూలు చేయాలని అధికారులకు సూచించామన్నారు. నగరపాలక సంస్థలో ఏళ్ల తరబడి కొందరు విధులు నిర్వహిస్తున్నారని, అలాంటి వారి వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బదిలీలు చేపడతామని చెప్పారు. ప్రభుత్వాలు మారగానే పద్ధతులు మారవని, నగర అభివృద్ధికి గతంలో కన్నా ఎక్కువ నిధులు తీసుకువస్తామని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. కేబుల్ బ్రిడ్జి ఎందకు వచ్చిందో... ఎన్ని వాహనాలు ఆ బ్రిడ్జి నుంచి వెళ్తున్నాయో, ఆ పనుల్లో నాణ్యత ఎలా ఉందో అందరికీ తెలుసని, వాటిపై తర్వాత చర్చిస్తామని మంత్రి తెలిపారు.**ఎమ్మెల్యే, మేయర్ గైర్హాజరు**రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి నిర్వహించిన నగరపాలక సంస్థ సమీక్షకు స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్లస్వరూపరాణి హరిశంకర్ హాజరు కాలేదు.. వారు హాజరుకాక పోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వారికి ఆహ్వాన అందించలేదా లేక ఎందుకు రాలేదని చర్చించుకున్నారు.

## అన్నారం గ్రామంలో ఘనంగా జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర




**తొలి అక్షరం/కరీంనగర్, టౌన్ జూన్ 18:** కరీంనగర్ జిల్లా మనకొండూర్ మండలం అన్నారం గ్రామంలో ఘనంగా జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర, మూడు రోజుల పాటు జరిగే జాతరలో ముఖ్య అతిథిగా ట్రాన్స్ పోర్ట్, అండ్ వెల్ఫేర్ మినిస్టర్ పొన్నం ప్రభకర్, మనకొండూరు శాసన సభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ గ 19 వ తేదీన పల్గొన్నునారు.

## నేడు డయల్ యువర్ డిపో



**తొలి అక్షరం/పరకాల, జూన్ 18:** పరకాల డిపో పరిధి లోని వివిధ మండలాల ప్రజలకు, వ్యాపారస్థులకు, ఉద్యోగు లకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేయునది ఏమనగా నేడు రోజున మ.03.00 గం. ల నుండి 04.00 గం. ల వరకు "డయల్ యువర్ డిపో మేనేజర్" కార్యక్రమము నిర్వహిస్తున్నందున ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు విద్యార్థులు సెల్: 7382 926174 కు డయల్ చేసి ఆర్టీసీ అభివృద్ధి తమ యొక్క అమూల్యమైన సలహాలు, సూచనలు అందచేసి సహకరించాల్సిందిగా డిపో మేనేజర్ రవి చందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారీపై ఆకస్మిక దాడి



**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్, జూన్ 18:**మెదక్ లో మదర్సాపై ఒక పార్టీ కార్యకర్తలు దాడి చేసి మదర్స ఆస్తులను ధ్వంసం చేశారు.గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైన ం వదలలేదు, హింసాకాండకు సంబంధించి బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, బీజేపీ మెదక్ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్,బీజేవైఎం అధ్యక్షుడు, మరో ఏడుగురిని అరెస్టు చేశారు.

## వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అగ్రికల్చర్ డ్రోన్‌లను ఉపయోగించండి: కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**తొలి అక్షరం/భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 18:**గోదావరి వరదలు వల్ల ప్రజలకు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గోదావరి వరదలపై ముందస్తు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఈసారి ప్రయోగాత్మకంగా అగ్రికల్చర్ డ్రోన్లను ఉపయోగించి, చిక్కుకున్న వారికి రక్షించేందుకు వీలుగా డ్రోన్ ద్వారా తాడును బాధితులకు చేరవేయాలని ఆయన తెలిపారు. ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తు వరద నియంత్రణ ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. వరద ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. వరదల నుండి ప్రజలను కాపాడేందుకు గ్రామస్థాయి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సన్నాహక సమావేశంలో దిశానిర్దేశం చేసిన అంశాల పట్ల అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను రక్షించేందుకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లు, నాటుపడవలు, బోట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రానున్న నాలుగు నెలల వరకు అనగా అక్టోబర్ మాసం వరకు సరిపోను అన్ని రకాల నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. వరదల సమయంలో గర్భిణి మహిళలు ఇబ్బందులు. పడకుండా ముందస్తు జాబితాను సిద్ధం చేసి సమీపంలోని ఆసుపత్రుల్లో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఈడీ క్యాలెండర్ తప్పనిసరిగా ఉండాలని, తనిఖీలో భాగంగా ఏదైనా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఈడి క్యాలెండర్ అందుబాటులో లేనియెడల షోకాజ్ నోటీస్ జారీ చేయబడునని వైద్య శాఖ అధికారులకు సూచించారు.108 అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని, సిబ్బందికి ప్రమాదం జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, ప్రాథమిక వైద్యం పై శిక్షణ నిర్వహించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.వరదల సమయంలో వాగులు, వంకలు పొంగి పొర్లుతుంటాయని ప్రజలు దాటే ప్రయత్నం చేయకుండా బారికేడింగ్ చేయాలని చెప్పారు. వాగులు దాటించడం వల్ల ప్రజలతో పాటు పశువులు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశాలున్నాయని, కాబట్టి ముందస్తుగానే సమాచారం ప్రజలకు చేరవేసి రక్షణ చర్యలు పాటించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరదల సమయంలో అత్యవసర వైద్యసేవలకు అంతరాయం లేకుండా మందులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పాము, తేలు కాటు వంటి విష జంతువులకు సంబంధించిన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని, వ్యాక్సిన్ అందక ఎటువంటి ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులకు తెలిపారు . సింగరేణి, కేటిపిఎస్, ఐటిసి, నవభారత్ తదితర సంస్థల రెస్క్యూ టీముల సేవలు వినియోగించుకునేందుకు జాబితా అందుబాటులో ఉంచాలని చెప్పారు. వర్షాకాలంలో పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయు కార్యక్రమాలను చేపట్టాలని పశుసంర్థక అధికారులను ఆదేశించారు. గుత్తికోయ ఆవాసాల్లో పర్యటించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. లయింగ్ ఏరియాల్లో నీటి నిల్వలు లేకుండా డ్రెయిన్లు పరిశు భ్ర పరచడం, డ్రైయిన్ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని చెప్పారు. విస్తా కాంప్లెక్సు, అశోక్ నగర్ నీటి నిల్వలు లేకుండా ఎత్తిపోసేందుకు మోటార్లను అందుబాటులో ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరదనీరు నిల్వ లేకుండా వెళ్లేందుకు డ్రెయిన్లను పరిశుభ్రం చేయాలని చెప్పారు. ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని బ్లీచింగ్, సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని స్ప్రే చేయించాలని చెప్పారు. మంచినీరు సఫరాకు ఇబ్బంది రాకుండా చూడాలని నీటి వనరులు ముంపుకు గురైతే మంచినీటి సరఫరాకు ఇబ్బంది రాకుండా ప్రత్యాన్నయ చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.ప్రతి గ్రామంలో మంచినీటి ట్యాంకులను ఈనెల 21 నాటికి పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో శుభ్రపరచాలని, దానిని ఎంపీడీవో ధ్రువీకరించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వలన ఏ ఒక్క ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారుల పైన కఠిన చర్యలు ఉంటాయని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, అన్ని శాఖల అధికారులు మరియుతదితరులు పాల్గొన్నారు.

## వారెవ్వా మీ పని బాగుంది..!

● డ్యూటీలో మద్యం సేవిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

**తొలి అక్షరం/మహబూబాబాద్, జూన్ 18 :** ప్రజలకు సేవలందించాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు బార్లు గా మారుతున్నాయి. ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ప్రాంతీయ ఉద్యోగుల తీరు ఆడిందే ఆట.. పాడిందే పాటగా తయారైంది. వాళ్లు ఏం చేసినా చెల్లుతుందన్న చందంగా పరిస్థితి దాపురించింది. ఆఫీసులో పని భారంతో ఎవరైనా ఒత్తిడికి గురైతే కాస్త చిల్ అయ్యేందుకు ఏం చేస్తారు. టీ లేదా కాఫీ తాగి రిలాక్స్ అవుతారు. కానీ, మహబూబాబాద్ రవాణా కార్యాలయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ఎందుకంటే అక్కడి ఉద్యోగులు డ్యూటీలో చిల్ అయ్యేందుకు ఏకంగా బీరు బాటిళ్లు టేబుళ్లపై పెట్టుకుని తాగుతూ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే, అందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా.. ఆ చిత్రం చూసిన జనం ఆఫీసులో ఇదేం పని సామీ అంటూ కామెంట్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే అధికారుల తీరు వివాదాస్పదం అయింది. ఈ విషయంలో ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి సదరు అధికారులపై వెంటనే చర్యలు తీసుకుని సామాన్య జనం డిమాండ్ చేస్తున్నారు.

## విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిఈఓకి వినతి

**తొలి అక్షరం/పరకాల, జూన్ 18:** పరకాల పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ అన్నారు మంగళవారం రోజున హనుమకొండ లోని జిల్లా విద్యాశాఖ అధికారి కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులు సరైన మౌలిక సదుపా లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులను నియంత్రించాలని ప్రభుత్వానికి విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలను మూసివేయాలని డిమాండ్ చేశారు. అలాగే హనుమకొండ జిల్లాలో ఉన్నటువంటి అన్ని మండల కేంద్రాలకి రెగ్యులర్ ఎం ఈ ఓ లను నియమించాలన్నారు.ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్ సందీప్ సాయి పాల్గొన్నారు.

## ఇండ్ల మధ్యలో ఎయిర్ టెల్ సెల్ టవర్ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలి

● కొత్తగూడెం మున్సిపాలిటీ 20వ వార్డు ప్రజల విన్నపం



**తొలి అక్షరం/భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 18** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం మున్సిపాలిటీలో 27వ వార్డులో ఇండ్ల మధ్యలో ఎయిర్టెల్ టవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఎయిర్టెల్ టవర్ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ కొత్తగూడెం మున్సిపాలిటీ కమిషనర్ కి 27వ వార్డు బస్తీ ప్రజలు టవర్ ఏర్పాటును ఆపాలని బస్తీలో వృద్ధులు చిన్నపిల్లలు అనారోగ్యంతో బాధపడే మహిళలు ఒంటరి మహిళలు వృద్ధులు ఉన్నారని వెంటనే 27 వ వార్డు బర్లిఫిట్ ఏరియాలో ఎయిర్టెల్ టవర్ నిలిపివేయాలని కొత్తగూడెం మున్సిపాలిటీ 27వ వార్డు బర్లిఫీట్ ప్రజలు మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందించిన వారిలో బస్తీ ప్రజలు తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బోబ్బాల వెంకట్ బస్తీ ప్రజలు సంకెళ్ళ రామ్ బాబు, డిష్ సత్తి, రమేశ్ , భరత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కు అందజేత

● ఆర్ఎం సతీష్ చందా, డిఎం వెంకటరాజం

**తొలి అక్షరం/సుల్తానాబాద్, జూన్ 18 :**శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్,పెద్దపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున బీమా చెక్కు అందజేయడం జరిగింది.సుల్తానాబాద్ మండలం చిన్నబొంకూర్ గ్రామనికి చెందిన సతీష్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఏజెంట్ వరికిల్ల మొగిలి, వివేక్ ద్వారా రెండు పాలసీలు గత నాలుగు సంవత్సరాల క్రితం చేయడం జరిగింది. ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ప్రమాదంలో సతీష్ మరణించగ రెండు పాలసీల మొత్తం 8 లక్షల 88 వేల448 రూపాయలను ఈరోజు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీఎం సురేష్ ఆధ్వర్యంలో డెవలప్మెంట్ ఆఫీసర్స్,సేల్స్ ఆఫీసర్స్ ల సమక్షంలో చెక్కును నామిని అయిన వర్కిల్ల భాగ్యకి ఇవ్వడం జరిగింది.నామినీకి క్లైమ్ చెక్కుతోపాటు పాలసీకి సంబంధించిన పెన్షన్ పత్రాలను కూడా అందివ్వడం జరిగింది.ప్రతి నెల 3 వేల 750 రూపాయలు పెన్షన్ తో అలా పది సంవత్సరాలు పాటు ఇవ్వబడును అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎం సతీష్ చందా, డి ఎం వెంకటరాజం, కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ శివకుమార్,పెద్దపల్లి బ్రాంచ్ మేనేజర్ మహేందర్,డెవలప్మెంట్ ఆఫీసర్స్, సేల్స్ ఆఫీసర్లు,కంపెనీ టీం సభ్యులులు పాల్గొన్నారు.

